వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 19 ఏప్రిల్ 2025

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా లాడ్జీలలో తనిఖీలు

కడప, ఏప్రిల్ 18 ప్రభాతవార్త.



జిల్లా ఎస్పి ఈ.జి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా లాడ్జీలను తనిఖీ చేశారు. లాడ్జీలలో పోలీసులు ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జీలలో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జీలలోని రిజిస్టర్‌ను పరిశీలించారు. లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీల నిర్వాహకులు అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

## రైతుబిడ్డ ఇంటర్లో స్టేట్ సెకండ్ ర్యాంక్

పెద్దమండెం ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పెద్దమండెంకు చెందిన షేక్ నౌషాద్ బేగం షేక్ బాబాల కుమార్తె షేక్ సాజియా ఇటీవల వచ్చిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలోనే రెండవ ర్యాంకు సాధించింది తొమ్మిదవ తరగతి వరకు పెద్ద మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి అనంతరం మదనపల్లెలో జ్ఞానాంబికాలో నీ కాలేజీలో మొదటి సంవత్సరం బైపిసి పరీక్షా ఫలితాల్లో 440 కి 435 మార్కులు సాధించి రాష్ట్రంలోనే రెండవ ర్యాంకును కైవసం చేసుకుంది దీంతో ఆమెను కాలేజీ ప్రిన్సిపాల్ లో ఆధ్యాపకులు సన్మానించారు పెద్ద మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని టిడిపి వైసిపి నాయకులు అలీ ఆమెను అభినందించారు.

### దుర్భిక్షాన్ని తీర్చే గాలేరు - నగరి..!

# హామీలతో సరి..!!

- దశాబ్దాలుగా ఆయకట్టు రైతుల ఎదురుచూపులు
- పడని ముందడుగు..ఎప్పటికి పూర్తయ్యేనో..
- ప్రభావతమ్మ హయాంలో 2వ దశ పనులకు వైఎస్‌చే శంకుస్థాపన..
- కడప, చిత్తూరు నెల్లూరు ఉమ్మడి జిల్లాల్లో 2.65 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం
- కాలువ అమరిక మార్గంలో గ్రామాలు..పట్టణాలకు తాగునీరు అందించేందుకు ప్రణాళిక



పుల్లంపేట మండలం తిప్పాయపల్లి వద్ద మధ్యలోనే నిలిచిపోయిన గాలేరు-నగరి ప్రాజెక్టు కాలువ

**కడప, చిత్తూరు, నెల్లూరు ఉమ్మడి జిల్లాలకు ఒక వరం గాలేరు-నగరి సుజల స్రవంతి జలాశయం.. దాహార్తితో అలమటిస్తున్న ప్రజలు ఒకవైపు.. సాగునీరు అందక వ్యవసాయానికి స్వస్తి పలుకుతున్న ఆయకట్టు రైతులు మరోవైపు.. ఈ జలాశయం పూర్తితో ఈ రెండు సమస్యలకు పరిష్కారం.. అంతకు మించి ఈ కాలువ పొడవునా భూగర్భజలాలు వృద్ధి చెంది బావులు, బోర్ల క్రింద కూడా ఊహించని రీతిలో పంటపొలాలు, ఉద్యానవన తోటలు సాగు పెరగనుంది.. అయితే జలాశయం పూర్తిపై దశాబ్దాలుగా ప్రజాప్రతినిధులు, మంత్రుల వరకు అదిగో ఇదిగో పూర్తి చేస్తున్నామంటూ ఊరిస్తూనే వస్తోన్న వైనం.. 2.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాకుండా కాలువ అమరిక మార్గంలో గ్రామాలకు, పట్టణాలకు తాగునీరు అందించేందుకు రూపొందించిన ప్రణాళికలు దశాబ్దాలుగా హామీలతో సరి..**

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

రాయలు ఏలిన కాలంలో సీమలో రత్నాలు రాశులుగా పోసి అమ్మారని చరిత్ర చెబుతోంది. ఇప్పుడు ఎక్కడ చూసినా రత్నాలు మాట అటుంచితే రాళ్ల కనిపిస్తున్నాయి. సరైన నీటి వనరులు లేక 100కి 50 శాతం గ్రామాల్లో తాగునీటి సమస్యలు, బీడువారిన పంటపొలాలు దర్శనమిస్తాయి. ఈ దుర్భిక్షాన్ని తీర్చే గాలేరు-నగరి సుజల స్రవంతి రెండవ దశ కాలువ పనులకు రాజంపేట మాజీ శాసనసభ్యురాలు కొండూరు ప్రభావతమ్మ హయాంలో 2006 జూన్ 3 వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజంపేట జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కడప, చిత్తూరు, నెల్లూరు ఉమ్మడి జిల్లాల్లో 2.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో క్రిష్ణానదిలో మిగులు వరద జలాలను ఉపయోగించుకునే విధంగా గాలేరు-నగరి పథకంను రూపొందించి శంఖుస్థాపన చేశారు. కాంట్రాక్టర్లకు ఆదాయం చేకూర్చేలా మట్టితీసి కాలువలు అక్కడక్కడ కటారు. అయితే వీటికి ఎలాంటి రివిట్‌మెంట్ పనులు జరగలేదు. ఇప్పటికి 19 ఏళ్ళయ్యినా అతీగతీ లేదు. వర్షాధారంపైనే ఆధారపడిన ఇక ్కడ బీడువారిన భూములు,, మోడు బారిన బతుకులు మారి సస్యశ్యామలం కావాలంటే ఈ ప్రాంతంలో క్రిష్ణమ్మ నీరు గలగలపారితే కాని సాధ్యం కాదు. క్రిష్ణమ్మ నీరు పారాలంటే గాలేరు-నగరి రెండవ దశ కాలువ పనులు పూర్తవ్వాలి. క్రిష్ణమ్మ గలగలలు చూసి ఇక్కడి రైతాంగం పరుగులు తీసేలా గాలేరు-నగరి సుజల స్రవంతి జలాశయం రెండవ దశ కాలువ నిరా ్మణం రూపొందించబడింది. నిత్యం వర్షాభావ పరిస్థితులతో సతమతమైపోతున్న కడప, చిత్తూరు, నెల్లూరు ఉమ్మ డి జిలా ్ల ల ప్రయోజనాలు అటు సాగునీటిపరంగా, ఇటు తాగునీటిపరంగా ఈ జలాశయంతోనే పరిష్కారం అవుతుంది. పంటచేలను పసిడి భూములుగా మా ర్చేందుకు తీసుకొచ్చిన గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రధాన కాలువ మీదుగా క్రిష్ణమ్మ నీరు గండికోట వద్ద పెన్నానదితో అనుసంధానమై స్థావరం ఏర్ప ర్చుకుంటే తప్ప ఇక్కడి కడుపెండిన కర్షకులకు వరంగా మారదు. కాలి యం దెలు గల్లున మ్రోగుతుంటే బిరబిరా పరుగులు తీస్తూ క్రిష్ణమ్మ నీరు ఈ ప్రాం తాన్ని తడిపే శుభ తరుణం ఎప్పుడొస్తుందో కాని ఇక్కడి పాలకులు మాత్రం దుర్భిక్ష్యాన్ని తీర్చే ఈ అద్భుత అవకాశంపై పూర్తి నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ వస్తున్నారు. 2వ దశ పనులకు వైఎస్ శంకుస్థానస సమయంలో కడప ఉమ్మడి జిల్ా ్లలో 1.50 లక్షల ఎకరాలు, చిత్తూరు ఉమ్మడి జిల్ా ్లలో 1.03 లక్షల ఎకరాలు, నెల్లూరు ఉమ్మడి జిల్ా ్లలో 1500 ఎకరాలు ఆరుతడి పంటలకు సాగునీరు. కాలువ అమరిక మార్గంలోని గ్రామాలు,పట్టణాలకు తాగునీరు అందించేలా రూపకల్పన చేయడం జరిగింది. ఈ పథకానికి అవసరమైన 38 శతకోటి ఘనపడుగుల నీటిని శ్రీశైలం జలాశయం నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, ఎస్ఆర్ఎంటి, ఎస్ఆర్‌బిసి ద్వారా గోరకల్లు జలాశయం నుండి గాలేరు-నగరి ప్రత్యేక వరద కాలువద్వారా అవుకు జలాశయం మీదుగా పెన్నా నదిపై ప్రతిపాదించబడిన గండికోట జలాశయం వరకు మళ్ళించేలా ప్రతిపా దించారు. గాలేరు-నగరి ప్రధాన కాలువ ద్వారా జలాలను తరలించి గండికోట రిజర్వాయర్‌తో పాటు 10 జలాశయాలు నింపి ఆ నీటితో రబీ సీజన్‌లో కడప, నెల్టూరు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో సాగునీరు అందించేందుకు ప్రణాళిక త యారుచేశారు. దాదాపు 20 లక్షల మందికి తాగునీరు అందించడం ఈ జలాశయం ప్రధాన ఉద్దేశం.

**- 2వ దశ కాలువ పనుల్లో చేపట్టాల్సిన పనులపై శంకుస్థాపన సమయంలో తీసుకున్న నిర్ణయాలు**

గాలేరు-నగరి సుజల స్రవంతి పథకంలో 2వ దశ కాలువ పనుల్లో చేపట్టాల్సిన పనులపై శంకుస్థాపన సమయంలో తీసుకున్న నిర్ణయాలను ఒకసారి పరిశీలిస్తే శ్రీశైలం జలాశయం నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వరకు 3.10 కిలోమీటర్ల పొడవు గల అప్రోచ్ చానల్ సామర్థ్యం, అలాగే గాలేరు-నగరి పథకంకు పోతిరెడ్డిపాడు వద్ద అదనపు తూము నిర్మాణం చేయడం, పోతిరెడ్డిపాడు నుండి జనగచర్ల క్రాస్ రెగ్యులేటర్ వరకు 16 కిలోమీటర్ల పొడవుగల శ్రీశేలం కుడి ప్రధాన కాలువ వెడల్పు చేయడం, లైనింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. బనగచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్ద అదనపు తూము నిర్మాణంతో పాటు గోరకల్లు జలాశయం వరకు శ్రీశైలం కుడి బ్రాంచి కాలువను వెడల్పు చేయాలని, గోరకల్లు జలాశయం నుండి అవుకు జలాశయం వరకు 57.70 కిలోమీటర్ల పొడవు గల గాలేరు-నగరి వరద కాలువ త్రవ్వకంతో పాటు గండికోట జలాశయం వరకు 58.125 కిలోమీటర్ల పొడవు గల గాలేరు-నగరి వరద కాలువ త్రవ్వకాలు చేపట్టాలని నిర్ణయించారు. పెన్నానది మీద గండికోట రిజర్వాయర్ నిర్మాణం ఈ జలాశయం నుండి నగరి వరకు 338 కిలోమీటర్ల పొడవు గల ప్రధాన కాలువ నిర్మాణం చేపట్టాలని కూడా నిర్ణయించారు. 61 కిలోమీటర్ల పొడవుగల కైలాసగిరి కాలువ త్రవ్వకంలో పాటు వామికొండ సాగర్, సర్వరాజ సాగర్, ఉద్దిమడుగు రిజర్వాయర్, శ్రీ బాలాజీ రిజర్వాయర్, పద్మసాగర్, శ్రీనివాస సాగర్, వేణుగోపాల్ సాగర్, వేపకుంట రిజర్వాయర్, అడవికొత్తూరు రిజర్వాయర్, మల్లిమడుగు జలాశయాల నిర్మాణాలు ఈ పథకంలో ఉన్నాయి. గాలేరు-నగరి సుజల స్రవంతి పథకంలో పంటల విస్తీర్ణంలో వేరుశనగ లక్ష ఎకరాల్లో, సూర్యకాంతి ప్రొద్దుతిరుగుడు లక్ష ఎకరాలు, సజ్జలు, జొన్నలు, పప్పుదినుసులు 40వేల ఎకరాలు ఉన్నట్టు సమాచారం. ఇదే విధంగా సాగునీటి అవసరాల క్రింద 24.351 టిఎంసి, తాగునీటికై 3వేల టిఎంసిలు, ఆవిరి సరఫరా నష్టములు 6.649 టిఎంసిలు ఉన్నాయి. దాదాపు 4.620 కోట్లు అంచనాతో అప ్పట్లో ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ఇప్పుడు ఈ అంచనా పది రెట్లుకు మించి అయినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఈ ప్రాజెక్టు క్రింద 389 కోట్ల విలువ గల 3.03 లక్షల టన్నుల ఆహార ధాన్యల ఉత్పత్తి, 20 లక్షల జనాభాకు తాగునీటి సౌకర్యం కలిగేలా ప్రణాళికలు రూపొందించి రెండవ దశ కాలువ పనులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రెండవ దశ కాలువ పనులకు శంకుస్థాపన చేసి 19 ఏళ్లు పూర్తి కావస్తోంది. ఇకపోతే క్రిష్ణానదిలో మిగులు వరద జలాలను ఉపయోగించుకునే విధంగా రూపొందించినందున ఈ ప్రాజెక్టు సాఫల్యత 70 శాతం లోపే ఉంటుందని అంచనా కట్టారు. మిగులు జలాల లభ్యత ఆయా సంవత్సరాల్లో వరద ప్రమాణాన్ని బట్టి ఉంటుంది. కడప, చిత్తూరు, నెల్లూరు ఉమ్మడి జిల్లాల్లో తరచూ వర్షాభావ పరిస్థితులు రివాజుగా మారాయి. ఇక్కడి ప్రజలు కరవతో సతమతమవ్వడం సర్వసాధారణమైంది. ఇదే పరిస్థితి కొనసాగితే సీమ ప్రాంతంలో ఆయకట్టు ఎడారిగా మారే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే దశాబ్దాలుగా తరచూ ఎదురవుతూ వస్తున్న వర్షాభావ పరిస్థితులతో అనేక చెరువులు, రిజర్వాయర్స్ క్రింది ఆయకట్టు కంపచెట్లు, పిచ్చిమొక్కలతో నిండిపోయి ఉంది. నిపుణులైన శాస్త్రవేత్తలు కూడా సీమ జిల్ా ్లల్లో పరిస్థితులపై హెచ్చరిస్తూనే వస్తున్నారు. సీమ జిల్ా ్లల్లో నీటి లభ్యత చాలా తక్కువగా ఉండడంతో రక్షిత సాగునీరు, తాగునీరు అందించేందుకు క్రిష్ణాజలాలు మినహా వేరే ఆధారం లేదన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీమ జిల్ా ్లలు ఎడారిగా మారకుండా కనీసం ఒక ఆరుతడి పంటకు సాగునీరు, తాగునీరు అందించే ఉద్ధేశ్యంతో గాలేరు-నగరి ప్రాజెక్టు తెరపైకి వచ్చింది.

**- గాలేరు - నగరి ప్రాజెక్టు ఉపజలాశయాల సాంకేతిక వివరాలు**

2వ దశ కాలువ నిర్మాణంలో ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం 11 ఉప జలాశయాలను గుర్తించారు. వీటి సాంకేతిక వివరాల్లోకి వెళితే గండికోట రిజర్వాయర్ క్రింద 16.484 టిఎంసీల నీటితో 1.10 లక్షల ఎకరాల ఆయకట్టును గుర్తించారు. 1.600 టిఎంసిలతో వామికొండ సాగర్ క్రింద 10 వేల ఎకరాల ఆయకట్టు, 3.059 టిఎంసిల సామర్థ్యంతో సర్వరాయసాగర్ క్రింద 25వేల ఎకరాల ఆయకట్టు, 1.040 టిఎంసిల సామర్థ్యంతో ఉద్దిమడుగు రిజర్వాయర్ క్రింద 10వేల ఎకరాల ఆయకట్టు, 3.00 టిఎంసిల సామర్థ్యంతో మల్లిమడుగు రిజర్వాయర్ క్రింద 30వేల ఎకరాల ఆయకట్టు, 0.450 టిఎంసిల సామర్థ్యం కలిగిన పద్మసాగర్‌లో 5వేల ఎకరాల ఆయకట్టు, 0.448 టిఎంసిల సామర్థ్యం కలిగిన శ్రీనివాస సాగర్ క్రింద 4200 ఎకరాలు ఆయకట్టు, 2.683 టిఎంసిల సామర్థ్యం కలిగిన వేణుగోపాలసాగర్ క్రింద 25వేల ఎకరాల ఆయకట్టును గుర్తించారు.

### ఈదురు గాలులతో

## నేలకూలిన అరటి తోటలు

200 ఎకరాల్లో పంట నష్టం

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవా ర్త



అకాల వర్షం ఈదురు గాలులు అన్నదాతను నట్టేట ముంచాయి. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి కన్నెర చేసింది. రైతుల అరుగాలం కష్టం ఈదురుగాలులతో ఆవిరి అయిపోయింది. రాజంపేట మండలంలో కేవలం 10 నిమిషాల వ్యవధిలో 200 ఎకరాల పైబడి అరటి తోటలు ధ్వంసమయ్యాయి. శుక్రవారం నాలుగు గంటల తర్వాత ఈదురు గాలులు ప్రారంభమయ్యాయి. ఐదు గంటలకు ఈదురుగాళ్లు ఎక్కువయ్యాయి. మండలంలోని కొల్లవారిపల్లె, మేకవారిపల్లె, శవనవారిపల్లె, సాదువారిపల్లె ,లక్షుం పల్లె గ్రామాలలో రెండువందల ఎకరాలు పైబడి అరటి తోటలు ధ్వంసమైనట్లు సమాచారం. పంట నష్టం గురించి రాజంపేట లోనే ఉన్న టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు దృష్టికి స్థానిక రైతులకు తీసుకెళ్లారు. టిడిపి గ్రామీణ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్య నాయుడు స్వగ్రామమైన మేక వారి పల్లి లో కూడా పెద్ద ఎత్తున అరటి తోటలు దెబ్బతిన్నట్లు సమాచారం. ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి పంట నష్టపోయిన రైతులు వివరాలు సేకరించి సాయం అందేలా చూడాలని ఆయన కోరారు.

## అన్యాక్రాంతమైన భూములను పరిశీలించిన ఆర్డిఓ

బద్వేలు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని శ్రీ అవధూత కాశినాయన మండలంలో గల నాయనపల్లె గ్రామంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను శుక్రవారం ఆర్డిఓ చంద్రమోహన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ మేరకు అన్యాక్రాంతం కాబడిన ప్రభుత్వ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులు పరిశీలించిన అనంతరం ఆక్రమణ చేసిన వారు ఎవరైనా ఉన్నట్లయితే వారిపై తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు కట్టిన లేదా ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్న వారు ఎంతటి వారైనా సరే చర్యలు తీసుకోనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాశి నాయన మండల తహసిల్దార్ వెంకటసుబ్బయ్య, డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రఘురామయ్య, రెవిన్యూ సర్వే సిబ్బంది ఉన్నారు.



## ఏ ఆధారాలతో రైతుల అరెస్ట్ చేశారు

చిరుత మృతి కేసు విచారణకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు

అరెస్ట్ చేసిన రైతులను విడుదల చేయాలంటూ అటవీశాఖ కార్యాలయం ఎదుట ధర్నా

మదనపల్లిక్రైమ్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త.



మదనపల్లి మండలం పొన్నేటి పాలెం పంచాయతీలో వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకుని చిరుత పులి మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. దీంతో విచారణ జరిపేందుకు శుక్రవారం ఉదయం రాష్ట్ర అటవీ శాఖ పిసిసి చీఫ్ చలపతిరావు, చీఫ్ కన్వెజ్ లెటర్ సెల్వం, పోలీసులు పొన్నేటి పాలెం చేరుకున్నారు. వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి తిరిగి మదనపల్లికి వస్తుండగా, పొన్నేటి పాళెం వద్ద గ్రామస్తులు వారిని అడ్డుకున్నారు. ఇప్పటికే ఈ కేసులో అరెస్టై సబ్ జైల్లో ఉన్న వెంకటరమణారెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, గంగాధర్ ల కుటుంబ సభ్యులు అధికారుల కాన్వాయ్ ని అడ్డుకుని తీవ్ర నిరసన తెలిపారు. ఏ ఆధారంతో రైతుల అరెస్ట్ చేశారు తమకు తెలపాలని డిమాండ్ చేశారు. తిరుత మృతికి అటవీశాఖ అధికారులు కారణమైన వారిని వదిలి అన్యాయంగా రైతులను రిమాండ్ తరలించడం ఏమిటి అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయకుంటే తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి" అంటూ నినాదాలు చేశారు. తమ వాళ్లు తప్పు చేయలేదని భగవద్గీతపై ప్రమాణం చేస్తామని, అధికారులు కూడా చేయగలరా అని గ్రామస్తులు ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చిరుత చనిపోతే అమాయక రైతులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఆందోళనతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, చిరుత మృతికి కారణమైన అసలు నేరస్తులను పట్టుకోకుండా, అమాయకులను బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ విషయంపై స్పందించి, అమాయకులకు న్యాయం చేయాలని వారు కోరారు. కేవలం 24 గంటలు కూడా గడవకముందే పోలీసులు అరెస్టులు చేయడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరైన విచారణ జరపకుండానే తమ వారిని అరెస్టు చేశారని వారు ఆరోపిస్తున్నారు. నిజమైన నేరస్తులను పట్టుకుని శిక్షించాలని, అమాయకులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## మామిడి రైతు కుదేలు..

- ప్రకృతి వైపరీత్యానికి భారీ నష్టం

గాలివీడు, ఏప్రిల్ 18(ప్రభాతవార్త):



మామిడికాయ కష్టమే మిగిల్చింది. గాలి దుమారంతో రైతులకు తీవ్ర నష్టం కలిగింది. ప్రకృతి వైపరీత్యం ధరలను పడగొట్టింది. కర్షకులపై కడగండ్లు కుమ్మరించింది. గాలివీడు మండలంలో వరి, వేరుశనగ తరువాత మామిడి సాగు అధికంగా ఉండటం విశేషం. శుక్రవారం సాయంకాలం వచ్చిన గాలీవానకు పెద్ద ఎత్తున మామిడికాయలు నేలరాలాయి. గాలివానకు మామిడికాయలు నేలరాలడతో రైతులు విలవిలలాడారు. ఈదురుగాలులు నూలివీడు, పూలికుంట, అరవీడు, వెలిగల్లు, ఎగువగొట్టివీడు తదితర గ్రామాల్లో మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లింది. ఈ ఏడాది మామిడి కాపు బాగానే ఉందని, పంట చేతికి వచ్చిన సమయంలో గాలులు తమను నట్టేట ముంచేశాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో నేలపాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

**ఎకరాకు వేలల్లో పెట్టుబడి:**

ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు దిగుబడిని చాలా వరకు దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుండగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు.

### దిక్కుతోచని స్థితిలో ఉన్నాం



ఈ ఏడాది పెట్టుబడి అధికంగా పెట్టాం. 10 ఎకరాలలో మామిడి తోట సాగు చేశాను. ప్రతికూల వాతావరణం వల్ల కాపు తగ్గింది. మే నెలలో రావాల్సిన గాలి, దుమ్ము ఈ నెల మొదటి వారంలోనే రావడంతో కోత కోయకుండానే కాయలు రాలిపోయాయి. దాదాపుగా రూ.4 లక్షల నుండి రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లింది. ఉన్న కాయలు కోసినా కోత ఖర్చులు వచ్చేలా లేవు. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నాం. ప్రభుత్వం ఆదుకోవాలి.

**- శ్రీకాంత్‌రెడ్డి, మామిడి రైతు, గాలివీడు**

# గాలివానకు నాలుగెకరాల అరటి పంట నష్టం

**ఒంటిమిట్ట ఏప్రిల్.18 ప్రభాతవార్త**

శుక్రవారం సాయంత్రం ప్రకృతి వైపరీత్యాల కారణంగా గాలివాన బీభత్సం చోటు చేసుకోవడంతో ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లె గ్రామంకు చెందిన కౌలు రైతు బొడ్డే. శ్రీనివాసులు నాలుగు ఎకరాల్లో సాగుచేసిన అరటి పంట నేలకొరిగి నష్టం జరిగినట్లు బాధితుడు శోకసముద్రంలో మునిగిపోతూ శుక్రవారం సాయంత్రం స్పష్టం చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లి గ్రామానికి చెందిన రైతు బొడ్డే. శ్రీనివాసులు, బొడ్డే. సుబ్బానాయుడు 6 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని ఆరు ఎకరాల్లో అరటిపంట వేయడం జరిగింది. ప్రకృతి వైపరీత్యం కారణంగా శుక్రవారం సాయంత్రం గాలివాన రావడంతో ఆరు ఎకరాల్లో ఉన్న సుమారు నాలుగు ఎకరాలు అరటి చెట్లు నేలకొరిగాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నాలుగు ఎకరాలలో సుమారుగా 4000 అరటి చెట్లకు గాను పది లక్షల రూపాయలు నష్టపోయినట్లు తెలిపాడు. అప్పుచేసి అరటి పంట వేస్తే చేతికొచ్చిన పంటను గాలి వాన పొట్టన పెట్టుకుందని వాపోయాడు. ప్రకృతి వైపరీత్యం కారణంగా జరిగిన పంట నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులను కోరడం జరిగింది.





అదేవిధంగా అదే గ్రామంలోని రైతులు 20 ఎకరాల వరకు అప్పుచేసి అరటి ,బొప్పాయి పంటలు సాగు చేయడం జరిగిందని గాలి వాన బీభత్సానికి చేతికొచ్చిన పంట నేలకొరిగినట్లు నష్టపోయినట్లు ప్రభుత్వము ఆదుకోవాలని అధికారులను ఆ గ్రామ రైతులు కోరడం జరిగింది.

# ఎస్సీ వర్గీకరణ విజయసారథి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**పీలేరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యం విజయోత్సవ సంబరాలు నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జయన్న, టిడిపి పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి లు హాజరై పీలేరు నియోజకవర్గ కేంద్రం పీలేరు పట్టణం నాలుగు రోడ్ల కూడలి, అంబేద్కర్ సర్కిల్ నందు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పీలేరుపట్టణ క్రాస్ రోడ్ నందు మందకృష్ణ మాది చిత్రపటానికి పలాభిషేకం చేసి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు, తర్వాత పంచాయతీ మిట్టన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితమే నేడు వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ అములుతో మాదిగ జాతి అమరవీరులకు అంకితం అవుతుందని కొనియాడారు ఎప్పటికీ మందకృష్ణ మాదిగ కు యావత్ జాతి రుణపడి ఉంటుందని తెలిపారు ఈ వర్గీకరణ అమలుతో ఎవరికి ఎటువంటి నష్టం జరగదని మొత్తం షెడ్యూల్ కులాలకు ఎస్సి 59 ఉప కులాల ప్రజలకు మొత్తము 15 శాతము రిజర్వేషన్ ఉండగా అందులో వారి వారి జనాభా దామాస ప్రకారం గ్రూప్1 రెల్లి ఉపకులాలకు 1 శాతం, గ్రూప్ 2 మాదిగ ఉప కులాలకు 6.5 శాతము, గ్రూప్ 3 మాల ఉప కులాలకు 7.5 శాతము గా వర్గీకరించి రెండు మూడు గ్రూపుల్లో 0.5 శాతము ఉన్నందున దీన్ని సర్దుబాటు చేసేందుకు కేంద్రం అమలు చేస్తుందని దీంతో ఎవరికీ ఎటువంటి నష్టం లేదని అందరికీ సమ న్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు రమణయ్య, చిలక కృష్ణయ్య, సంగీతం రవీశ్వర, మల్లారపు అంజి, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నాయకులు అమరాల వెంకటరమణ, దొడ్డి వెంకటా చలపతి, వంగళ్ల శ్రీనివాసులు, రమణ, మహేష్, నాగరాజా,బాలకృష్ణ, చరణ్, రాము, ముదివేడు శ్రీనివాసులు, రాజేష్, రెడ్డి కుమార్, నరసింహ,గురు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటు న్న. ఎమ్మార్పీఎస్ నాయకులు

# ఉద్యోగ భద్రత కల్పించాలి



**దువ్వూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

దువ్వూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరసన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో సీహెచ్ఓలుగా దువ్వూరు మండలంలో 14మంది పనిచేస్తున్న గత రెండు సంవత్సరాలుగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. వారికి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో బాగంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమంగా 23శాతం వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను సకాలంలో అందజేయాలని, ఈపీఎఫ్‌ను పునరుద్ధరించాలని, నిర్దిష్టమైన జాబ్ కార్డ్‌ను అందించాలని, హెచ్ఆర్, ఇంక్రిమెంట్, ట్రాన్స్‌ఫర్ పాలసీలను అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 14మంది సీహెచ్ఓలు పాల్గొన్నారు.

# ఏపీజీబీలో అగ్నిప్రమాదం

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్(ఏపీజీబీ)లో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. కంప్యూటర్, క్యాష్ కౌంటర్ దగ్ధమైనట్లు తెలుస్తోంది. గుడ్‌ఫ్రైడే సందర్భంగా సెలవు కారణంగా సిబ్బంది ఎవరూ రాకపోవడంతో నష్టం ఎంత జరిగింది అనేది తెలియాల్సి ఉంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**దువ్వూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**



దువ్వూరు మండలంలోని అన్ని గ్రామాలలో గుడ్ ఫ్రైడే పండుగను క్రైస్తవ సోదరులు ఘణంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా యేసు క్రీస్తు త్యాగాన్ని గుర్తించుకుంటూ ఆయన ప్రేమ, కరుణ మరియు క్షమాపణ సందేశం ఆయన విశ్వాసంలో నడిచే వారందరికి స్ఫూర్తినిస్తుందని సంఘ గురువు టి.అర్నీష్ రాజ్ పేర్కొన్నారు. చెడుపై మంచి ద్వారానే విజయం సాధించగలం అని, హింసను అహింసతోనే జయించగలం అని, ద్వేశాన్ని ప్రేమతోనే సాధించగలమని చెప్పిన క్రీస్తు బోధనలే మనకు ఆదర్శం, ప్రపంచానికి శాంతి సందేశమిస్తూ క్రీస్తు శిలువనెక్కిన రోజు గుడ్ ఫ్రైడే అని అన్నారు.

# ఉపాధి హామీ పథకం కూలీలకు వెంటనే కూలీలు చెల్లించాలి



**పెనగళూరు ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

ఉపాధి కార్మికులకు నాలుగు నెలలు కూలిలు డబ్బులు చెల్లించాలని ఉపాధి కూలీలు ఆవేదనతో ఉన్నారని చెప్పడం జరిగినది. ఉపాధి కూలీలు పట్ల నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వారి కి కూలీలు వాళ్లకు చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్. చేస్తున్నాము, లేనియెడల, కూలీలను కలుపుకుని 28/4/2025 తేదీన ఎంపీడీవో ఆఫీసు ని పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చిరిస్తున్నము. రైతులు కాలవ చేయడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదు చెరువుకు చెయ్యరు నీళ్లు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది రాజకీయ నాయకులు వస్తున్నారు పోతున్నారు కానీ రాజకీయ నాయకులు వచ్చి హామీలు తప్ప ఎటువంటి ఉపయోగం పడే పనులు చేయడం లేదని, ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాజకీయ నాయకులు ప్రజలు మేలుకోరి చెరువుకు నీళ్లు వచ్చే కాలవ ను ఏర్పాటు చేయాలని కోరడమైనది ఉపాధి కూలీల ద్వారా ఏటి కాలవను సింగన మాల చెరువుకు చేయరు నీళ్లు వచ్చేలా నిర్మించాలని కోరడమైనది. ఉపాధి కూలీలు డబ్బులు తొందరగా కూలీలకు చెల్లించాలని కోరడమైనది. కూలీలకు శ్రమకు తగ్గ కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ నాయకులు పెనగలూరు మండలం కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ..

భార్యాభర్తలిద్దరి అభిరుచులు కలవడం చాలా అరుదు. అందులోనూ ఇద్దరి కెరీర్ ఒక్కటే అయినా..ఎక్కడో ఒక చోట అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. కానీ అభిరుచులతో పాటు అభిప్రాయాలూ కలిస్తే అదే రాజమౌళి-రమా రాజమౌళి అను బంధం అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'ది మోస్ట్ వాంటెడ్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పేరు తెచ్చుకున్న రమ. మిసెస్ రాజమౌళిగానే కాదు. తనకంటూ ప్రత్యేకతను సృషించుకున్నారు. భర్త కలల ప్రాజెక్టుల్లో బాగమవుతూ ఆయన విజయాల్లో భాగం పంచుకుంటూ అసలు సిసలైన అర్ధాంగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఆదర్శ దంపతులు ఇప్పుడు మరో ఘనతనూ కలిసే పంచుకన్నారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ ఈ ఏటి ఆహ్వానం అందుకున్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ జాబితాలో రమ, దర్శకుల కేటగిరీలో రాజమౌళికి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ నేపథ్యంలో రాజమౌళి జీవన సహచరిగా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా.. తన అనుభవాల్ని ఇలా నెమరువేస్తున్నారు రమా రాజమౌళి.

**కాస్ట్యూమ్ డిజైనర్ అవ్వాలనుకోలేదు....** కాస్ట్యూమ్ డిజైనింగ్..పెళ్లయ్యాకే ఈ మాట తొలిసారి విన్నా. నేనెప్పుడూ ఫలానా కెరీర్లో సెటిలవ్వాలని అనుకోలేదు. నాకు అంత పెద్ద పెద్ద ఆశలు, ఆశయాలు కూడాలేవు. గృహిణిగా ఉంటే చాలనుకునేదాన్ని. పెళ్లయ్యాక నందితో కలిసి షూటింగ్స్‌కి వెళ్లేదాన్ని. సెట్స్‌లో కూర్చున్నప్పుడు నటీనటుల దుస్తుల విషయంలో చిన్న చిన్న సలహాలిస్తుండేదాన్ని. అవి నందికి బాగా నచ్చేవి. స్టూడెంట్ నం.1 సినిమా కోసం కాస్ట్యూమ్స్ షాపింగ్‌కి నేనూ వెళ్లాను. అందులోని నటీనటుల పాత్రలకు సన్నివేశాల్ని బట్టి అవి సూటవుతాయి. ఇవి బాగుంటాయి అని చెప్పేదాన్ని అలా కాస్ట్యూమ్ ఎంపికపై నాకు తెలియకుండానే ఇష్టం పెరిగింది. ఈ క్రమంలో నంది కూడా నన్ను ప్రోత్సహించేవాడు. కాస్ట్యూమ్ డిజైనింగ్ చాలా ఈజీ అని వెన్నుతట్టేవాడు. ఆపై 'సింహాద్రి' సినిమా కాస్ట్యూమ్స్ విషయంలో మరింత ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యాను అయితే నేను పూర్తి స్థాయి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేసిన తొలి చిత్రం 'సై' చిన్నప్పట్నుంచి నేను అమర్‌చిత్ర కథ పుస్తకాలు ఎక్కువగా చదివేదాన్ని. అందులోని చిత్రాలు, పాత్రలు ధరించే దుస్తులు నన్నెంతగానో ఆకర్షించేవి. వీటి స్ఫూర్తితోనే 'మగధీర'లో కొన్ని కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. ఇక నేను డిజైన్ చేస్తూ పాత్రలన్నింటిలోకెల్లా నాకు నచ్చింది శివగామి కాస్ట్యూమ్సే!

**చీరే నా కాస్ట్యూమ్!....** సినిమాకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేసేటప్పుడు పాత్ర, పాత్ర చేస్తున్న వ్యక్తి, ఈ నేపథ్యం.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తుంటా. చేసే పనిని ఎంజాయ్ చేయడం నా కిష్టం. అంతేకానీ ఒత్తిడిగా ఫీలవ్వను. ఆపై ఇతరుల మాటలూ పట్టించుకోను ఇక చాలా మంది నన్నో ప్రశ్న అడుగుతుంటారు. ఇన్ని విభిన్న కాస్ట్యూమ్స్ డిజైన్ చేసే మీకు ఇష్టమైన కాస్ట్యూమ్ ఏంటి? అని! నాకు చీరలంటే చాలా ఇష్టం. ఏ చిన్న సందర్భమైనా చీరకట్టుకే ప్రాధాన్యమిస్తాను.

**బులితెర పైనా! ...** చాలామంది నేను కాస్ట్యూమ్ డిజైనర్‌గానే తెలుసు. కానీ నటనలోనూ నాకు ప్రవేశం ఉందని తెలిసిన వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. నటిగా నాకు ఆ అవకాశం ఇచ్చింది 'అమృతం' సీరియల్ ఇందులో ఒక ఎపిసోడ్‌లో న్యూస్ రీడర్‌గా కనిపిస్తా. మరో ఎపిసోడ్‌లో నాకు ఇష్టమైన గృహిణి పాత్రలో నటించా. భార్య భర్తలంటే మనసులే కాదు. అభిరుచులు, అభిప్రాయాలూ కలిసినప్పుడు అది అందమైన బంధంగా మారుతుందనేది నా నమ్మకం. చాలామంది మా ఇద్దరి మధ్య ఓ పెద్ద ప్రేమకథ ఉందనుకుంటారు. కానీ అలాంటిదేదీ లేదు. మా లవ్‌స్టోరీ చాలా సింపుల్. కీరవాణి కజిన్ రాజమౌళి. నా సోదరి వల్లితో కీరవాణి పెళ్లి జరిగింది. అప్పుడే రాజమౌళికి, నాకు పరిచయం ఏర్పడింది. మాది తొలి చూపు ప్రేమ కాదు. ఎన్నో ఏళ్లుగా మా మధ్య ఉన్న పరిచయమే మమ్మల్ని ఒక్కటి చేసింది. నేను స్ట్రాంగ్ ఉమన్‌ని! మా అమ్మ సింగిల్ మదర్. నేను, వల్లి చిన్నతనంలో ఉన్నప్పుడే మా నాన్న పోయారు. మమ్మల్ని పెంచడానికి తనెంతో కష్టపడింది. తను జీవితానికి ఎదురీదడం చూసి మేమూ స్ఫూర్తి పొందాం. మమ్మల్నీ ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండేలా పెంచింది. ఇలా అమ్మ ధైర్యం, దృఢత్వమే మా ఇద్దరికీ వచ్చాయి. కాస్ట్యూమ్ డిజైనర్‌గా కెరీర్‌కి ఎంత ప్రాధాన్యమిస్తానో.. ఇల్లాలిగా, భార్యగా, తల్లిగా ఉండడానికీ అంతే ఇష్టపడతా!





ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:..** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.

**మూతలు ఉండేవి..** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.

**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవ దానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.



ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.



# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల డిమాండ్లను నెరవేర్చాలి

**బద్వేల్ ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

జిల్లాలోని బద్వేల్ పట్టణంలో గల తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. తిప్పనపల్లె కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాకీ ప్రభావతి మాటాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరసన వ్యక్తం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా మేము ఈరోజు తొట్టిగరిపల్లె పిహెచ్సిలో మా నిరసనను వ్యక్తం చేస్తున్నాం. మా ప్రధాన డిమాండ్లు మేమంతా గిరిజన, గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలలో కమ్యూనిటీ ఆఫీసర్లుగా 2019 సంవత్సరం నుండి పనిచేస్తున్నామని, సెంట్రల్ గవర్నమెంట్ గైడ్లైన్స్ ప్రకారం ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పింది. దానిపైన మాకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన భద్రత కల్పించాలని అడుగుతున్నాం. గత సంవత్సరంలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్న 187 కాడెర్ల ఉద్యోగులందరికీ జీతం పెంచి కేవలం మా కేడర్ సిహెచ్ఓస్ కి మాత్రం 23 జీతం పెరుగుదల ఇవ్వలేదు. దీనిపైన స్పష్టతను రాష్ట్ర ప్రభుత్వం మాకు ఇవ్వాలి అని ఆమె తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శీలం సుస్మిత మాట్లాడుతూ మాకు జీతంతో పాటు పిఎఫ్ అమోంట్ కట్ అయ్యేది. గత సంవత్సర కాలంగా మాకు పిఎఫ్ అమోంట్ కట్ అవ్వడం లేదు మాకు పిఎఫ్ అమోంట్ విషయంలో న్యాయం చేయాలి. మాకు జీతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ప్రోత్సాహకం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది ఈ ప్రోత్సాహకాలు సంవత్సరం కాలంగా ఆగిపోయాయి. ప్రోత్సాహకాలు అప్పుడప్పుడు ఇవ్వడంతో పాటు వాటిలో కొత కొస్తున్నారు అలా ఎందుకు అని అడిగితే వాటి కారణాలు చెప్పడం లేదు. మాకు ప్రోత్సాహకాలే కాకుండా ఒక నిర్ణీత జీతాన్ని నిర్ణయించి ప్రతి నెల జీతం చెల్లించాలని అడుగుతున్నాం. అదేవిధంగా గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న మా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు ఒక నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో నాగదాసరి శిరీష చింతు రాధా, సామతోటి జోష్ణ, కొరముట్ల వీణ, బసవరాజ్ హర్షిత, ఎస్ఎం శుభలేఖ, ముంత గంగాభవాని అనే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాలు

**బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

ఐదవ రోజు ఫైర్ ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో బద్వేల్ అగ్నిమాపక సిబ్బంది కేంద్రం నుండి బయలుదేరి నెల్లూరు రోడ్డు లో ఉన్న సాయి బాబా ఏజెన్సీస్ (ఇండియన్ ఆయిల్) కు చేరుకొని కరపత్రములు పంచి ఆయిల్ అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు ఏ విధంగా ఆర్పవలెను అని ప్రయోగపూర్వకంగా చూపించడం అయినది మరియు అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి extinguishers ఏ విధంగా ఆపరేట్ చేయాలో చూపించడం అయినది ఈ కార్యక్రమం నందు ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది, ప్రజలు మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొనడం అయినది. ఏదైనా అగ్ని ప్రమాదము జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 08569284099 లేదా 101 కి సమాచారం ఇవ్వవలెను అని తెలిపడము అయినది.



**CHANGE OF NAME**

I MADISETTY PAVAN KUMAR S/O MADISHETTY NARASIHMULU (old name) D.NO: 4/1462-15-2-1, Hanuman Nagar street Proddatur town and mandal ysr dt. 516360 is changed my name MADISHETTY PAVAN KUMAR s/o. MADISHETTY NARASIHMULU (new name) henceforth i am being called as MADISHETTY PAVAN KUMAR for all purposes.

## జాతీయ, సంఘ నాయకుల విగ్రహాలు శుభ్రం

### స్పందించిన మున్సిపల్ కమిషనర్ వాసు బాబు

రాయచోటి ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రాయచోటి రోడ్డు మధ్య మార్గంలో ఉన్న జాతీయ దేశ నాయకులు, సంఘ నాయకులు, ప్రముఖులు యొక్క విగ్రహాలను సంవత్సరమునకు ఒకసారి కాకుండా ప్రతి నెల శుభ్రపరచాలని వారు మన భారతదేశముకు చేసిన సేవలను గుర్తించి వారి విలువలను పెంచే విధంగా గౌరవించాలని అలా మన రాయచోటి పట్టణంలో సేవా కార్యక్రమాలు చేసి ఆంధ్రప్రదేశ్‌లోనే అన్నమయ్య జిల్లా తలమానికం కావాలని కోరినారు అందుకుగాను మున్సిపల్ కమిషనర్ స్పందించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి శుక్రవారం తెల్లవారుజామున 5:00 నుంచి రాయచోటిలోని విగ్రహాలన్నిటికిను శుభ్రపరిచే ప్రయత్నాలు చేసినారు అందుకు అన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ సంఘం నుంచి కుల సంఘ నాయకులందరూ కృతజ్ఞతలు చెప్పి కమిషనర్ని కొనియాడారుఅన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ప్రత్యేక కృతజ్ఞతలు వారితోపాటు డి పద్మ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ టీవీ రమణ, గౌరవ అధ్యక్షులు పివి రమణ, సెక్రటరీ రెడ్డయ్యయాదవ్, యూత్ ప్రెసిడెంట్ శరత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బుజ్జి బాబు, లక్ష్మీ దేవి, గంగయ్య యాదవ్‌లు పాల్గొన్నారు.

## పించా బెరాక చర్చ్ నందు గుడ్ ఫ్రైడ్ ప్రార్థనలు

సుండుపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముడింపాడు గ్రామం పించా నందు బెరాక ప్రార్థన మందిరంలో పాస్టర్ నిరంజన్ గుడ్ ఫ్రైడే ప్రార్థనలను ప్రారంభించాడు భక్తులందరూ సకాలమునకు మందిరం లోనికి వచ్చి యేసుక్రీస్తును భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఈ సందర్భంగా పాస్టర్ నిరంజన్ మాట్లాడుతూ యేసుక్రీస్తుని శిలువ వేసిన రోజుగా గుడ్ ఫ్రైడే జరుపుకుంటారుని తెలియజేసాడు. కల్వరి గిరి మీద ఆయన మరణాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు గుడ్ ఫ్రైడేని జరుపుకుంటారని, అందరూ ఈ రోజు చర్చికి వెళ్లి ప్రార్థనలు చేస్తారని, చర్చి కి వెళ్లి తమ పాపాల నుంచి విముక్తి కలిగించమని వేడుకుంటారు, బైబిల్ ప్రకారం గుడ్ ఫ్రైడే అనేది ఒక విచారకరమైన రోజు కానీ మానవాళిని పాపాల నుంచి రక్షించడం కోసం ప్రభువైన యేసుక్రీస్తు తన ప్రాణాలను అర్పించిన రోజుని, పాపాల నుంచి విముక్తి కలిగించడం కోసం తనని తాను సంతోషంగా త్యాగం చేసుకున్న రోజుని అందుకే ఆ రోజునే మంచి రోజుగా భావిస్తారని గుడ్‌ఫ్రైడేగా పిలుస్తారని తెలియజేసారు.

## కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక

పీలేరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న ఈవో గురు మోహన్

పీలేరు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శుక్రవారం వారు గ్రామపంచాయతీ గ్రేడ్ 1 ఈఓ గురుమోహన్‌ను కలిసి నూతన కమిటీకి ఎన్నికైన వారి వివరాలను అందజేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ధరాశి వెంకట్రామయ్య, ఉపాధ్యక్షులుగా బివి రమణ, ప్రధాన కార్యదర్శిగా ఓబులేసు, కోశాధికారిగా బి. నాగార్జున, మరో 11 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలేవున్నా వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్మికులకు అందాల్సిన ఈపీఎఫ్ బకాయిలు కూడా జమ చేస్తానని, తాను విధుల్లో చేరిన తర్వాత ఐదు నెలల ఈపీఎఫ్ జమ చేశానని, ఈనెల వేతనాలతోపాటు మరో 5 నెలల కాలం ఈపీఎఫ్ జమ చేస్తానని హామీ ఇచ్చారు.

## సోనియా, రాహుల్‌పై సమగ్ర విచారణ జరగాలి

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



బిజెపి కార్యాలయంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై సమగ్ర విచారణ జరగాలన్నారు. 5000 మంది వాటా దారులతో 1937 లో నేషనల్ హెరాల్డ్ ప్రారంభించడం జరిగిందని, ఇది నెహ్రూ కుటుంబం వ్యక్తిగత ఆస్తి కాదన్నారు. నేషనల్ హెరాల్డ్ కు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు, కోర్టు వ్యవహారాల నేపథ్యంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 30 నుండి ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవములు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేట బ్రాహ్మణ అద్వైత సమితి ఆధ్వర్యంలో ఈనెల 30 నుండి మే 2 వరకు జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామని సమితి కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు ప్రగడ వల్లభరావు చెప్పారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 30 వ తేదీ మే 1,2, తేదీల్లో ఉదయం 5 .30కు అభిషేక పూజలు, వేదపారాయణంతో పాటు సాయంత్రం శారదాంబికకు కుంకుమ పూజలు, ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. 2 వతేది ఉదయం బ్రాహ్మణ వటువులకు ధర్మోపనయనాలు నిర్వహిస్తామన్నారు. ధర్మోపనయనములు చేయించుకొనువారు రూ.1000 లు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. బ్రాహ్మణ వటువులకు సాంప్రదాయమైన పంచపాత్రలు, వస్త్రాలు అందచేస్తున్నట్లు వల్లభరావు చెప్పారు. రాజంపేట టౌన్‌లో జగద్గురు ఆది శంకరాచార్యులు, శారదామాత ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహిస్తామని చెప్పారు. భక్తాదులు అందరు పాల్గొనాలని కోరుతూ పేర్ల నమోదుకు సమితి కమిటీ సభ్యులను కలవాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

ముద్దనూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని చర్చిల్లో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో హెబ్రోను మరియు మన్నా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ డ్యానీయేల్ వినయ్ కుమార్, సిఎస్ఐ (ఎస్పిజి) చర్చిలో రెవరెండ్ ప్రసన్న సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గుడ్ ఫ్రైడే మరియు సిలువ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. యేసుక్రీస్తు సిలువలో పలికిన మాటలను భక్తులకు బోధించారు. మండల కేంద్రంలోని ఆర్ సిఎం చర్చి ఫాదర్ మరిరెడ్డి ఆధ్వర్యంలో సంఘస్తులు, పిల్లలు పలు వేషధారణలతో పాత బస్టాండ్ వరకు సిలువ యాగం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు, సిస్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

## కాపర్ వైర్ అపహరించకపోయిన దుండగులు

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 18, ప్రభాతవార్త



కాపర్ వైర్లు అపకరించకపోయిన దొంగలు

మండలంలోని దీన్నే పాడు పంచాయతీలోని పర్వతరెడ్డిగారి పల్లి దీన్నే పాడు గ్రామాలలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాపర్ వైరులు అపకరించక పోయినట్లు బాధితులు తెలిపారు. సందర్భంగా నారాయణరెడ్డి షేక్ కరీం శివారెడ్డి కాలేశా ఇ మాములు, భాష మరొక ఇద్దరు రైతుల మోటాలను బయటకు తీసి పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్లులను అపహరించాలని బాధితులు వాపోయారు అసలే ఎండాకాలం బోర్లలో అరకురా నీటితో పంటలు తడుపుకుంటున్నామని ఈ తరుణంలో దొంగలు పడి మోటాలను పగలగొట్టి కాపర వేరు అవకరించిపోయారని వారు వాపోయారు దీంతో లకిరెడ్డిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

లక్కిరెడ్డిపల్లె ఏప్రిల్ 18 ప్రభాతవార్త



వివరిస్తున్న ఫైర్ ఆఫీసర్ రామయ్య

ముఖ్యంగా పెట్రోల్ బంకు గ్యాస్ గోదాముల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక ఫైర్ ఆఫీసర్ రామయ్య పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని హెచ్ బి పెట్రోల్ బంక్ హెచ్.పీ గ్యాస్ గోదాం వద్ద విన్యాసాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపెద్ద పరిశ్రమంలోనే ఇలాంటి సంఘటన జరుగుతాయని ఇలాంటి సంఘటన జరగకుండా ముందుగానే జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గోదాములోని సిలిండర్ల నుంచి గ్యాస్‌లీక్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని పెట్రోల్ బంకు వద్ద వాహనదారులు పెట్రోల్ కి వచ్చి సెక్రెటరీ బీడీలు కాల్చి ఎక్కడబడితే అక్కడ పడేస్తూ ఉంటారు వీటిపైన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్బన్ డయాక్సైడ్ డ్ అందుబాటులో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కారు స్కూటర్ను ఢీకొని టీడీపీ కార్యకర్త మృతి

రామాపురం: ఏప్రిల్ 18, ప్రభాతవార్త



కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారి లోని మండల కేంద్ర మైన రామాపురం పోలీస్ స్టేషన్ ఎదురుగా శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు స్కూటర్ను ఢీకొని టీడీపీ కార్యకర్త పప్పిరెడ్డి ఇరగంరెడ్డి (50) మృతిచెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం హసనాపురం పంచాయతీ గొల్లపల్లికి చెందిన పప్పిరెడ్డి ఇరగం రెడ్డి రామాపురం వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా పోలీస్ స్టేషన్ సమీపానికి రాగానే కడప నుంచి రాయచోటి వైపు వెళ్తున్న కారు స్కూటర్ ఢీకొంది ఇరగమ్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని మృతిని శవ పరీక్షకై లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శవ పరీక్ష అనంతరం బంధువులకు అప్పగించారు మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రం లోని దక్షిణ ఆంధ్ర లూథరన్ న్ చర్చిలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. చర్చి ఫాస్టర్ ఎం రాజశేఖర్ తో కలిసి ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిగల శ్రీనివాసులు, క్రైస్తవలు పాల్గొన్నారు.

## ఉర్దూ భాషకు భారతదేశమే పుట్టినిల్లు

మదనపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త.



ఉర్దూ భాషకు భారతదేశమే పుట్టినిల్లు అని, దీనిపై దురభిప్రాయం తగదని సుప్రీంకోర్టు అభిప్రాయపడటంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే. భాష హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మహారాష్ట్రలో సైన్ బోర్డులపై ఉర్దూ భాషలో రాయడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేయడాన్ని స్వాగతించారు. ఉర్దూ ప్రజల భాష అని, దీనిని మతానికి అంటగట్టడం సమంజసం కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడాన్ని ఆయన సమర్థించారు. కొన్ని దశాబ్దాలుగా భారతీయులందరూ కుల, మతాలకు అతీతంగా ఉర్దూ భాషను వినియోగిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. దేశంలోని ఇతర భాషలతో పాటు ఉర్దూకు ప్రజలతో విడదీయరాని సంబంధం ఉందన్నారు. దీనిపై ప్రజలెవ్వరికీ అపోహలు అవసరం లేదన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై సుప్రీంకోర్టు ముస్లిం మైనార్టీల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వాన్ని వివరణ కోరడం న్యాయస్థానంపై ప్రజలకు మరింత విశ్వాసం, గౌరవం పెంచిందని ఆయన అన్నారు. ఇదే విధంగా మైనార్టీల అపోహలకు తెరదించే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## రక్త దానం ప్రాణదానంతో సమానం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న లక్ష్మి అనే గర్భిణీకు రక్తం తక్కువ ఉండటంతో డెలివరీ కొరకు రక్తం అత్యవసరం కాగా వారు మేఐహెల్ప్యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐహెల్ప్యూ ఫౌండేషన్ సభ్యుడు యస్ అబ్దుల్ చేత స్థానిక ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు ఒ పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా పాల్గొన్నారు.రక్త దాత అయినటువంటి అబ్దుల్ కి ధన్యవాదాలు తెలిపారు. రక్తం అవసరం అయిన వారు 8297253484, 9182244150 లను సంప్రదించవలసినదిగా కోరారు.

## నేటి ర్యాలీని జయప్రదం చేయండి

బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 18, ప్రభాత వార్త

జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుందనీ మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా శనివారం ఉదయం 9:30 గం.లకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్లెడ్జ్ అనంతరం అక్కడినుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు మరియు విధ్యా సంస్థల అధిపతులు ,వ్యాపారులు, స్వచ్ఛంధ సంస్థలు,మేధావులు ,అందరూ సచివాలయ సిబ్బంది , మెప్మాసిబ్బంది మరియు ప్రజలు హాజరయి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.అలాగే వచ్చేప్పుడు మీ ఇంట్లో ఈ వేస్ట్ ఉంటే తీసుకొస్తే కలెక్ట్ చేసుకొని శాస్త్రీయ పద్ధతులలో డిస్పోస్ చేస్తామని తెలిపారు.



## నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

ముద్దనూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

మండల ప్రజా పరిషత్ కార్యాలయావరణలో శుక్రవారం నలుగురు ఎంపీటీసీ సభ్యులతో మండల ఇంచార్జ్ ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి దేవి అధ్యక్షతన నిర్వహించారు. గురువారం నిర్వహించాల్సిన సమావేశం వైసీపీ ఎంపీటీసీలు బాయికాట్ చేయడంతో వాయిదా పడడంతో మండల మీట్ నిర్వహించడానికి నలుగురు సభ్యులు తో కూడిన కోరం ఏర్పడడంతో సమావేశాన్ని నామమాత్రంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మండలాధికారులు తమ పరిధిలోని అభివృద్ధి అంశాలపై నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి వీరభద్రుడు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బీట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త.



మదనపల్లి రూరల్ పొన్నూటిపాళెం వద్ద ఉచ్చులో చిరుతపులి చిక్కుకొని ప్రాణాలు విడిచిన సంఘటనపై ఆ ప్రాంత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని అమయాక రైతులపై కేసులు వెనక్కి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో డి మాండ్ చేశారు ఫారెస్ట్‌లో అడవిని సంరక్షణ కోసం పనిచేస్తున్న బీట్ ఆఫీసర్ ఉచ్చులు ఉన్న వాటిని గుర్తించి తొలగించడానికి ఎం దుకు ప్రయత్నం చేయలేదని ప్రశ్నించారు. వృత్తిలో నిర్లక్ష్యంగా వ్యవహ రించిన ఫారెస్ట్ ఆఫీసర్ పై ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకో లేదు బీట్ ఆఫీసర్ ను కాపాడే ప్రయత్నం ఉన్నతాధికారులు ప్రయత్నం చేస్తు న్నారని ఆయన ఆరోపించారు.చిరుతపులి మృతి చెందిన సంఘటన పై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి ఉద్యోగంలో నిర్లక్ష్యంగా వ్యవహ రించిన వారిపై చర్యలు తీసుకోసి వాస్తవాలు ప్రజలకు చెప్పాలని కోరారు. ఇ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



చర్చిలో ప్రార్థన జరుపుతున్న పాస్టర్

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

పీలేరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

పీలే పట్టణంలోని చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలను జరుపుకున్నారు. శుక్రవారం స్థానిక లూథరన్ చర్చిలో పాస్టర్ ఎం జె సుందరరావు మాట్లాడుతూ మానవాళి కోసం ఏసుక్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే అత్యంత పవిత్రమైన దినమని, ఏసుక్రీస్తు మరణించి మూడవ రోజు మరణాన్ని జయించి తిరిగి ప్రాణంతో ప్రజల ముందుకు వచ్చిన రోజు గుడ్ ఫ్రైడే అని తెలిపారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా కీర్తనలు, ఆరాధన, బైబిల్ పఠనము, సువార్త, దైవ సందేశం, సిలువ ధ్యానము మొదలగు భక్తి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సభ్యులు విజయకుమార్, వీణ గ్రేస్, కమల కుమారి, వాసంతి డేవిడ్, కిషోర్, హిమ బిందు, రమాదేవి, నాగరాజు, సునీల్ కుమార్, ప్రమీల రావు, మధు కుమార్, వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నేడు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి. విశ్వనాథ కుమార్, విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొననున్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. విశ్వవిద్యాలయం స్వచ్ఛ, స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లక్ష్యయ సాధనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, విద్యార్థులలో సమాజంపై బాధ్యత చైతన్యాన్ని పెంపొందించడాన్ని ప్రోత్సహిస్తోంది.



## పెట్రోల్ బంకుల్లో ప్రమాదాలపై అవగాహన

### మైదుకూరు ఫైర్ ఆఫీసర్ బి.సత్యరాజు,

మైదుకూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి.సత్యరాజు ఆధ్వర్యంలో మైదుకూరు అగ్నిమాపక సిబ్బంది కేంద్రం నుండి బయలుదేరి నంద్యాల రోడ్డు లో ఉన్న శ్రీ సిరి ఫ్యూర్ ఫిల్లింగ్ స్టేషన్ కు చేరుకొని కరపత్రములు పంచి ఆయిల్ అగ్ని ప్రమాదంలో జరిగినప్పుడు ఏ విధంగా ఆర్పవలెనో ప్రయోగ పూర్వకంగా చూపించడం అయినది మరియు అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి ఏ విధంగా ఆపరేట్ చేయాలో చూపించడం అయినది ఈ కార్యక్రమంలో ఐఒసిఎల్ పెట్రోల్ బంక్ మేనేజర్ జె.ఓబుల్ రెడ్డి,అక్కడ పని చేస్తున్న సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు అదే విధముగా కడప రోడ్ లోని వెన్నల భారత్ గ్యాస్ చేరుకొని వారికి కరపత్రములు పంచి ఎల్ పి జి గ్యాస్ అగ్ని ప్రమాదములు జరిగినపుడు, గ్యాస్ లీకేజీ అయినప్పుడు తీసుకోవాల్సి పలు జాగ్రత్తలు తెలపడమైనది ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ సుదర్శన్ రెడ్డి,అక్కడ పని చేస్తున్న సిబ్బంది, ప్రజలు మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 101కి సమాచారం తెలిపినట్లైతే ప్రమాదాల నుండి కొంతవరకు అరికట్టవచ్చని తెలియజేశారు.



## 27 వ నేత్ర దాన శిబిరం

రాయచోటి ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మాజీ ఎయిర్ఫోర్స్ అధికారి కె.శ్రీనివాసులు రెడ్డి నేత్రాలను వాళ్ళ కుటుంబ సభ్యుల ఆధ్వ ర్యంలో యల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి, ఆయన బాడీని కడప రిమ్స్ ఆసుపత్రి వా రికి శుక్రవారం అందించడం జ రిగిందని వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి తెలిపారు. అనంతరం లయన్ కొత్త సుదర్శన్ మాట్లాడుతూ నేత్ర దానం వల్ల జీవితకాలం ఇద్దరికి చూపును కలిపించడం జరుగుతుందని శ్రీనివాసులురెడ్డి నేత్రాలను మరియు

## కర్నూతల సర్పంచ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

లక్కిరెడ్డిపల్లె : ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పరామర్శిస్తున్న ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

నాలుగు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వర్షానికి ఈదురు గాలులతో కర్నూతల సర్పంచ్ గాదిముతుక రమణయ్య ఇంటి పైకప్పు ఈదురు గాలుల బీభత్సానికి లేచిపోవడంతో ఇంట్లో ఉన్న ధాన్యం బస్తాలతో పాటు ఇతర సామాగ్రి అంతా కూడా వర్షం దెబ్బకు తడిసి ముద్దయి పోయిన విషయం తెలుసుకుని శుక్రవారం స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు సర్పంచ్ రమణయ్య కుటుంబాన్ని పరామర్శించి రమణయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటిపై ఉన్న రేకులు గాలుల దాటికి లేచిపోవడంతో వర్షంలో కనీసం బియ్యం బస్తాలు కూడా దాచుకునే పరిస్థితి లేకపోయిందని సర్పంచ్ రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ రమణయ్యకు తమ వంతు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలుస్తామని వారు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరఫునుండి పక్కా గృహం మంజూరు చేయడంతో పాటు సర్పంచ్ కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

వేంపల్లి: ఏప్రిల్ 18 (ప్రభాత వార్త):



ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు విజయవాడలో వైద్య,విద్యా ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ను బీజేపీ జిల్లా కార్యదర్శి హరినారాయణ తో కలసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని చెప్పారు. డ్రైనేజి సమస్య, శానటరీ పనులు, హాస్పిటల్ పవర్ సమస్య, ఈఎన్టి కి సంబందించిన పరికరాలు, బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్, కొత్త పోస్టుమార్టం రూమ్, ఆక్సీజన్ స్టోరేజ్ తో పాటు ఆపరేటర్ ఉద్యోగులను నియమించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో నే ఆసుపత్రి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు.

## పరామర్శించిన ఎస్వి సతీష్ కుమార్‌రెడ్డి



వేంపల్లె: ఏప్రిల్ 18 (ప్రభాత వార్త):

వైసిపి నాయకుడు బిఎస్ షేక్షావలి తండ్రి బిఎస్ జాఫర్ సాబ్ మృతి పట్ల వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాఫర్ సాబ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం వారి స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జాఫర్ సాబ్ గురించి తన చిన్ననాటి సందర్భాల్లోని జ్ఞాపకాలను ఎస్వీ సతీష్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్, మైనారిటీ నాయకులు మునీర్, షామీర్, నాయకులు రామచంద్రారెడ్డి, సుధాకర్, మోహన్ పవార్, కుటుంబ సభ్యులు జాకీర్, మహమ్మద్, మన్సూర్ పాల్గొన్నారు.



18 ఉదయం 10:30 గంటలకు ప్రభుత్వ పెన్షన్ భవనమునందు (ఆపోజిట్ ఓల్డ్ కలెక్టరేట్ )కీర్తిశేషులు గోసుల సుబ్బారెడ్డికి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మరియు కీర్తిశేషులు గోపాలకృష్ణ ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లకు వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షులు మరియు వారి కార్యవర్గ సభ్యులు కీర్తిశేషులు గోసుల సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు తదుపరి సభ్యులందరూ చిత్రపటానికి పూలు వేసి నమస్కరించుకున్నారు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు సుబ్బారెడ్డి 1954 ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారు 1972లో జరిగిన జై ఆంధ్ర ఉద్యమంలో పాల్గొని అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. అనేక సంఘాల్లో పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ముక్కు సూటి వ్యక్తి సుబ్బారెడ్డిని మరియు కీర్తిశేషులు గోపాలకృష్ణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు పెన్షన్లకు ఎనలేని సేవ చేశారన్నారు తర్వాత జిల్లా ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు మాట్లాడుతూ కీర్తిశేషులు గోసుల సుబ్బారెడ్డి సంఘాల మీద ఆయనకుండే అభిమానం దేనిమీద లేదని ముఖ్య సూటి మనిషిని నిస్వార్థపరుడని తెలియజేశారు తదుపరి మూల మల్లికార్జునరెడ్డి యోగి వేమన యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మీరందరూ మాట్లాడినట్టు వారు ఎనలేని సేవ ఈ సంఘానికి చేసినట్టు నేను భావిస్తున్నానని తెలియజేశారు తర్వాత రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసులు రాష్ట్ర కార్యవర్గం తరఫున కీర్తిశేషులు గోసుల సుబ్బారెడ్డి చిత్రపటానికి మరియు కీర్తిశేషులు గోపాలకృష్ణ పుష్పాంజలు కట్టించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ గోసుల సుబ్బారెడ్డి లేని లోటు మనం భర్తీ చేయలేనిదని అని తెలియజేశారు టీ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజు అనంత నారాయణ శర్మ, చెంచు రెడ్డి, చలపతి గౌడ్, మల్లయ్య వీరు అందరూ కూడా ఏ వ్యక్తి అయినా చనిపోయిన తర్వాత ఆ వ్యక్తి చేసిన సేవలే ఎప్పుడు చరిస్తాయిగా ఉం టాయి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయుడు, నాగయ్య, గంగాధర్ చివరిగా నూనె నగేష్, కోశాధికారి మాట్లాడుతూ కీర్తిశేషు సుబ్బారెడ్డి నిరంతర శ్రామికుడు ముక్కిసోటి మనిషి మరి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెన్షన్ సభ్యులు చాలామంది పాల్గొన్నారు.

## రేపు గోపనపల్లెలో గురుదేవర మహోత్సవం

గాలివీడు, ఏప్రిల్ 18(ప్రభాతవార్త):



గోపనపల్లె గ్రామం పూజారివాండ్లపల్లెలో రేపు గురుదేవర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద కంటి కాపులలో అతిపెద్ద గురు దేవర నల్లాబత్తుని వారి గురుదేవర మహోత్సవం తమ వంశపారం పర్యంగా వస్తున్న సాంప్రదాయాన్ని అనుసరించి 40 సంవత్సరాల తర్వాత నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం పూజారివాండ్లపల్లెలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం విశేష పూజలతో ప్రారంభమై, భక్తులు మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ఈ మహోత్సవానికి విచ్చేసే సందర్శకులకు అన్నప్రసాదాల వితరణ గావించడం జరుగుతుందన్నారు.

# భాష్యం స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

బద్వేలు మునిసిపాలిటీలోని భాష్యం స్కూల్ నందు కరస్పాండెంట్ వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీచర్ ఎమ్మెల్సీ మరియు అపుస్మ చైర్మన్ వెంకట రామచంద్రారెడ్డి , మన్యం డిస్ట్రిక్ట్ పార్వతీపురం ఎస్పీ మాధవ రెడ్డి, బద్వేలు మునిసిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి , బద్వేలు సిఐ ఎం రాజగోపాల్, గోపవరం వన్ ఎంఈఓ ఎన్ చిన్నయ్య లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నడిచే విధంగా చేశారు. ఈ సందర్భంగా టీచర్స్ ఎమ్మెల్సీ ఎం .వెంకట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు విద్యలో నాణ్యత ప్రమాణాలు పెరుగుతున్నాయని అంతేకాకుండా నూతన విద్యా విధానంలో పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధనా పద్ధతులు ఉన్నాయని ప్రతి ఉపాధ్యాయుడు పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకొని వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. అంతేకాకుండా పిల్లవాని అభ్యున్నతికి పాఠశాల పాత్ర ఎంతో ఉన్నదని ప్రతి తల్లిదండ్రి పాఠశాల మీద నమ్మకంతో తమ పిల్లలను ఆ విద్యాసంస్థకు పంపిస్తారని అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యాసంస్థను ఏర్పాటు చేయడం కన్నా పిల్లవానికి విద్యాబుద్ధులు నేర్పించడం ఎంతో కష్టతరంగా మారిందని దానికి అనుగుణంగా పాఠశాలలో విద్యా సౌకర్యాలు మారాలని కోరారు. మన్యం జిల్లా పార్వతీపురం ఎస్పి ఎస్ వెంకట మాధవరెడ్డి కార్యక్రమానికి ముందు రోజు పదవ తరగతి పిల్లలకు మార్కులు ఎలా సాధించాలి ఎటువంటి పద్ధతులు అవలంబిస్తే బాగా జ్ఞాపకశక్తి పెరుగుతుందనే విషయాలపై విద్యార్థులతో ముచ్చటించారు. అంతేకాకుండా విద్యార్థులు పట్టు పట్టి చదివితే తాము అనుకున్న రంగంలో రాణించే రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మునిసిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రుల కంటే ఎక్కువగా పాఠశాలలోనే కడుపుతారని ప్రతి ఉపాధ్యాయుడు పిల్లల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు .అనంతరం బద్వేలు సిఐ ఏం రాజగోపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్ అడిక్ట్ అవుతున్నారని ఎక్కువ కాలం గడిపేందుకు ఇంట్రెస్ట్ చూపుతున్నారని అన్నారు దీనివల్ల విజ్ఞానంతో పాటు అనర్థాలే ఎక్కువ ఉన్నాయని



ప్రతి తల్లి,దండ్రి ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి పిల్లల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు అంతేకాకుండా ప్రతి పాఠశాలలో కొన్ని ప్రమాణాలు పాటించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎటువంటి అవసరం ఉన్న నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు అంతేకాకుండా పిల్లలకు కొన్ని ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేసి వారి ప్రవర్తనలో మార్పు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కరస్పాండెంట్లు వ్యవహరించాలని కోరారు అనంతరం గోపవరం ఎంఈఓ 1 ఎన్ చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలో గురువు పాత్ర ఎంతో ఉంటుందని గురువు యొక్క స్థానం తల్లిదండ్రుల కంటే ఎక్కువ అని విద్యార్థులను తీర్చిదిద్దే కార్యక్రమములో ఉపాధ్యాయుడు ఒక కొవ్వొత్తిలా జ్ఞానాన్ని పెంచాలని కోరారు అంతేకాకుండా ప్రతి ఉపాధ్యాయునికి టాలెంట్ అనే టువంటిది అవసరమని ఆ టాలెంట్ ఉన్నప్పుడు పిల్లలకు కూడా ప్రతిభా పాటవాళ్లను నేర్పేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులకు మోమెంటును అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తరగతుల వారీగా ప్రతిభా పాటవాలు చూసిన చూపిన విద్యార్థులకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు మెడల్స్ ను అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఎం రహమతుల్లా, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు





**మదనపల్లెక్రైమ్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త.**

అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పిసిసిఎఫ్ )చలపతిరావు హెచ్చరించారు. మదనపల్లె మండలం, పొన్నేటిపాళ్యం లో బుధవారం చిరుత మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవడంతో సమగ్ర విచారణ నిమిత్తం ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దర్యాప్తుకు ఆదేశించారు. అందులో భాగంగా పిసిసిఎఫ్ చలపతిరావు ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ సెల్వం లు శుక్రవారం మదనపల్లెకు చేరుకున్నారు. అనంతరం చిరుత మృతి చెందిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ పరిస్థితులను పరిశీలించారు. అనంతరం చలపతిరావు విలేకరులతో మాట్లాడుతూ జంతువులను వేటాడడం చటారీత్యా నేరమని, దీనిని ప్రజలందరూ గమనించాలని తెలిపారు. చిరుత మృతి చెందిన ప్రదేశంలో ఉచ్చు బిగించడాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. సాధారణంగా దుప్పులు, కణితలు, అడవి పందులు తిరిగే ప్రదేశంలో ఉచ్చు వేయలేదని, మరోచోట ఈ ఉచ్చు బిగించడం వెనక ఉన్న ఉదేశాన్ని దర్యాప్తులో తెలుసుకొంటామన్నారు. ఇక్కడ ఎందుకు ఈ ఉచ్చు వేశారు, దేనికోసం వేశారు, వారి ఉద్దేశ్యం ఏంటనే అనే కోణంలో దర్యాప్తును చేస్తున్నామని వివరించారు. వాస్తవంగా ఈ ప్రదేశంలో అడవి జంతువుల వల్ల పంటలు నష్టపోయిన దాఖలాలు కనపడడం లేదని, పైపెచ్చు అటవీ ప్రాంతంలోని నీటి సదుపాయం కూడా ఉందన్నారు. కావున అడవి జంతువులు పంట పొలాల వైపు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అయితే మరేదో ఉద్దేశించే ఇక్కడ ఉచ్చు బిగించారని, దీనివల్ల చిరుత మృతి చెందిందన్నారు. సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరి వెంట డి.ఎస్.పి మహేంద్ర, సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు, ఎఫ్ఆర్ఓ జయప్రసాదరావు, బీట్ అధికారులు, సిఐలు, ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

## నంది వాహనంపై రామలింగేశ్వర స్వామి

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**



పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామునిచే ప్రతిష్ఠితమైన రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హోమం, అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దేవస్థానం నందు లలితా సహస్రనామ స్తోత్ర కుంకుమార్చన, దశ హారతులు అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారు నంది వాహనంపై రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీ విజయవంతం చేయండి

**పులివెందుల, ఏప్రిల్18, ప్రభాతవార్త:**



పులివెందుల పట్టణంలో నేడు జరగనున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో పూలంగల నుంచి పార్నపల్లి రోడ్డు మీదుగా ప్రకృతి రెస్టారెంట్ వరకు ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించ బడును అని, కావున ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రజలు , విద్యావేత్తలు పలువురు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

## అగ్ని ప్రమాదాల నివారణలో
# ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

**పీలేరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని అదుపు చేసే నివారణ మార్గాల పట్ల ప్రజలందరికీ అవగాహన ఉండాలని పీలేరు అగ్నిమాపక కేంద్రం అధికారి ఎస్ మస్తాన్ తెలిపారు. అగ్నిమాపక నివారణ వారోత్సవాల 5వ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పీలేరు పట్టణంలోని గ్యాస్ గోదాములు, పెట్రోల్ బంకుల్లో పనిచేసే సిబ్బంది, ప్రజలకు గ్యాస్, ఆయిల్, విద్యుత్ ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపుచేసే పద్ధతులు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే 101 లేదా 08584 244399, 9963736587 నెంబర్ల ద్వారా అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం అందించి, అగ్ని ప్రమాదాల నివారణలో తమతో సహకరించాలని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు అగ్నిమాపక కేంద్రాధికారి యస్. మస్తాన్, ఎల్ఎఫ్‌లు కె. నాగిరెడ్డి, ఎన్. హేమాద్రి రెడ్డి, ఎస్.చలపతి, డిఓపిలు జి. కృష్ణమూర్తి, కె. శ్రీనివాసులు, ఎఫ్ఎంలు యం. వెంకటేష్, ఏ. రెడ్డి శేఖర్, డి. మహబూబ్ బాష, టి. చైతన్యకుమార్ యాదవ్, డి. జాకీర్, హోంగార్డ్ టి. షఫీ, సిబ్బంది పాల్గొన్నారు.



పెట్రోల్ బంకులు కరపత్రాలతో ప్రచారం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

## సిరిపురి పర్యావరణ పితామహులు స్పందన సుబ్బరామిరెడ్డి మృతి

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



పర్యావరణ ప్రేమికుడు, స్పందన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ మరియు రోటరీ ట్రస్ట్ వ్యవస్థాపక ప్రముఖులు, రాస్ ప్రతినిధులు, ప్రొద్దుటూరు పాలకేంద్రం ఏర్పాటు చేసిన రైతు బాంధవులు పాలకేంద్రం మాజీ చైర్మన్, సమాజ సేవకులు స్పందన సుబ్బరామిరెడ్డి శుక్రవారం వేకువజామున స్వర్గస్తులయ్యారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, కమలాపురం మాజీ ఎమ్మెల్యే ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, స్పందన స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపకులు ఆయూబ్ ఖాన్, మురుకూటి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, రోటేరియన్ బాల సూర్యారావు తదితరులు స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన సుబ్బరామిరెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## వ్యక్తుల అభివృద్ధిలో చదువుతో పాటు
# క్రీడలు కూడా అవసరం

**గాలివీడు, ఏప్రిల్ 18(ప్రభాతవార్త):**

వ్యక్తుల అభివృద్ధిలో చదువు ఎంత ప్రముఖ పాత్ర వహిస్తుందో క్రీడలు కూడా అంతే ప్రముఖ పాత్ర వహిస్తాయని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని నూలివీడు కేంద్రంలో గత పది రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువతకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని తెలిపారు. క్రీడల ద్వారా మానసికోల్లాసంతో పాటు శారీరక బలం పెంపొందుతుందన్నారు. ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఏదో ఒక క్రీడలో నైపుణ్యతను పెంపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాముఖ్యతను ఇస్తున్నదని కొనియాడారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు నగదును అందజేశారు. అనంతరం ప్రజలు నీటిసమస్య, విద్యుత్ గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా నీటి సమస్య ఉన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మరియు బోరుబావుల ద్వారా నీటిని అందిస్తున్నామని ఎక్కడ నీటిసమస్య లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫరీద్‌బాషా, మాజీ ఎంపిటీసీ బత్తుల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కేడం లక్ష్మయ్య, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటశివారెడ్డి, టీడీపీ నాయకులు కుమార్‌రెడ్డి, నాగేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమలో
## స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి



**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

బద్వేలు పట్టణంలో సెంచరి ప్లైవుడ్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రక్రియ చేపట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు.పిపి కుంట వద్ద వున్న సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమను డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత చాలామంది వున్నారని, ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి పరిశ్రమలు లేక వలసల బాట పడుతున్నారని అన్నారు. పరిశ్రమలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వ నిభందనలు సైతం పరిశ్రమ యాజమాన్యం బేఖాతరు చేస్తున్నారని అన్నారు.ఉపాధి పరిశ్రమలు స్థానికంగా వస్తే స్థానికంగా నివాసం ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశించిన నివాసం వుంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడంలో పరిశ్రమ నిర్వాహకులు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక పరిశ్రమలో స్థానిక యువతకు అవకాలు ఇచ్చే విధంగా చూడాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కె మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్ ,మహిళా జిల్లా కన్వీనర్ సి గురుదేవి, పట్టణ నాయకులు యువరాజ్ ,నరసింహ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థుల ప్రతిభ



**కురబలకోట ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ విద్యార్థులు కడపలోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల వారు నిర్వహించిన ప్రతిష్టాత్మక కెఎస్ఆర్ఎం ట్రోఫీ 2025లో తమ విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలను ప్రకటించడానికి గర్వంగా ఉంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. అత్యుత్తమ అథ్లెటిసిజం, జట్టుకృషి మరియు పోటీ స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, విద్యార్థులు వివిధ క్రీడా ఈవెంట్లలో అగ్రస్థానాలను సాధించారు అని అన్నారు. ఆ కళాశాల లో నిర్వహించిన బాస్కెట్‌బాల్ (మహిళలు), త్రోబాల్ (మహిళలు), కబడ్డీ (మహిళలు), టెన్నికాయిట్ (మహిళలు) మరియు బ్యాడ్మింటన్ (పురుషులు) పోటీలలో మొదటి స్థానంలో విజేత నిలిచి ప్రతిభ కనపరిచారని, చెస్ (మహిళలు) రన్నరప్‌గా నిలిచారన్నారు. ప్రతిభ కనపరిచిన ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిసికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, మంజు విక్రమ్‌లు అభినందనలు తెలియజేసారు. ఇటువంటి విజయాలు సంస్థకు కీర్తిని తీసుకురావడమే కాకుండా, భవిష్యత్ విద్యార్థులు క్రీడల ద్వారా శారీరక మరియు మానసిక అభివృద్ధిలో చురుకుగా పాల్గొనడానికి స్ఫూర్తినిస్తాయి అని ప్రిన్సిపాల్ అన్నారు.

## అఖిలభారత క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా శరత్ కుమార్

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



శరత్ కుమార్ రాజు

అఖిలభారత క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రాజంపేటకు చెందిన న్యాయవాది కొండూరు శరత్ కుమార్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం పుత్తూరులో జరిగిన క్షత్రియ సంఘం ఎన్నికల్లో భాగంగా అఖిల భారత మహా సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో శరత్ కుమార్ రాజును ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకొన్నారు. రాయలసీమ అధ్యక్షుడిగా చేజర్ల సుబ్రహ్మణ్యం రాజును ఎన్నుకొన్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గా అంజనరాజు, కోశాధికారిగా శివరామరాజు ను మహాసభ ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్ష పదవిని అప్పగించినందుకు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. క్షత్రియ సంఘం అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.



క్షత్రియ సంఘం ఎన్నికల్లో నూతన కార్యవర్గం

# ఘనంగా గుడ్ ఫ్రైడే ఉత్సవాలు

## శిలా యాగంలో పాల్గొన్న క్రైస్తవులు

**పులివెందుల,ఏప్రిల్18,ప్రభాత వార్త:**

మానవాళికి అవధులు లేని త్యాగాన్ని ఇచ్చినది జీసస్ అని ఫాస్టర్ అన్నారు. గుడ్ ఫ్రైడే నీ క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆర్ సియం చర్చి నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా పండుగ గురించి ఫాస్టర్ వివరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పట్టణంలో శిలా యాగం నిర్వహించారు. శిలా యాగాన్ని చర్చి వద్ద నుంచి ప్రారంభించి గాంధీ రోడ్ ,పోలీస్ స్టేషన్ , పాత గింగిరెడ్డి హాస్పిటల్, పూలంగుల సర్కిల్ ముద్దనూరు రోడ్డు లోని జుబ్లీ బస్టాండ్ ల మీదుగా చర్చ వద్దకు సాగింది. ఈ యాగం నందు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని దారి పొడవున బాధాకర స్వరాలతో ప్రార్థనలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం చర్చి వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**గుడ్ ఫ్రైడే సందర్భంగా అన్నదానం..**

పులివెందుల పట్టణంలోని ఆర్‌సియం చర్చి నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చి లో ప్రార్థనలు చేసిన అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో ఆయన తండ్రి స్వర్గీయ గోటూరు ఓబన్న జ్ఞాపకార్థం చర్చి నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తైన క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



## సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే సమయంలో కార్మికుడు మరణిస్తే ఇంటి యజమానులే బాధ్యులు

(మద్రాసు హైకోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే సమయంలో ప్రమాదవశాత్తు పారిశుద్ధ్య కార్మికుడు మరణిస్తే సదరు ఇంటి యజమానులే బాధ్యులని ఇటీవల మద్రాసు హైకోర్టు తీర్పునిచ్చింది. బాధిత కార్మికుని కుటుంబానికి యజమానే నష్ట పరిహారం చెల్లించాలని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. మునుస్వామి అనే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు మృతిచెందిన కేసులో కోర్టు ఈ తీర్పును వెలువరించింది. చెన్నైలోని వినాయకపురానికి చెందిన యోగేష్ బాబు అనే వ్యక్తి తన ఇంటిలో సెప్టిక్ ట్యాంక్ నిండడంతో 2013 సెప్టెంబర్‌లో దానిని శుభ్రం చేయిస్తున్న సమయంలో విష వాయువు పీల్చి పారిశుద్ధ్య కార్మికుడైన మునుస్వామి మరణించాడు. అయితే మునుస్వామి కుటుంబ సభ్యులకు ఇంటి యజమాని యోగేష్ బాబు 55 వేల రూపాయలు పరిహారంగా ఇచ్చాడు. కానీ మునుస్వామి కుటుంబానికి 10 లక్షల రూపాయలు పరిహారం యోగేష్ బాబునే చెల్లించాలంటూ చెన్నై మహా నగర కార్పొరేషన్ తరుపున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ కేసు విచారణ ఫిబ్రవరి 1వ తేదీన కోర్టు ముందుకు విచారణకు వచ్చింది. ప్రైవేటు వ్యక్తుల సెప్టిక్ ట్యాంక్‌లో ప్రమాదం చోటుచేసు కుంటే దానికి యజమానులే బాధ్యులని, బాధిత కుటుంబానికి పూర్తి పరిహారం యజమానే చెల్లించాలని చెన్నై మహానగర కార్పొరేషన్ తరుపు న్యాయవాది వాదించారు. ఆ పరిహారం మొత్తాన్ని కార్పొరేషన్ కనుక బాధిత కుటుంబానికి ఇస్తే ఇంటి యజమాని ఆ మొత్తాన్ని కార్పొరేషన్‌కు చెల్లించాలని ఈ మేరకు జీవోను మున్సిపల్ శాఖ జారీ చేసిందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కోర్టు చెన్నై మహా నగర కార్పొరేషన్ వాదనలతో ఏకీభవిస్తూ పిటీషనర్ ప్రత్యక్షంగా లేక పరోక్షంగా ఒక వ్యక్తి మరణానికి బాధ్యుడయ్యాడని, నిబంధనల మేరకు కార్పొరేషన్ నోటీసు పంపిందని, బాధిత వ్యక్తి కుటుంబానికి చెన్నై కార్పొరేషన్ పరిహారం అందజేసిందని, ఆ మొత్తాన్ని వసూలు చేయడానికి కార్పొరేషన్ చర్యలు తీసుకోవచ్చని న్యాయస్థానం తీర్పును వెలువరించింది.

## గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్ ఎంపికైన రెడ్డి ప్రసాద్

**రామాపురం : ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్‌కి ఎంపికైన అన్నమయ్య జిల్లా రామాపురం మండలం. నల్లగుట్టపల్లి పంచాయతీబీసీ కాలనీకి చెందిన గంప నాగేంద్ర కుమారుడు గంప రెడ్డి ప్రసాద్ గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్ కి ఎంపిక అయ్యారు.ఈ నెలలో హైదరాబాదులో నిర్వహించినటువంటి కబడ్డీ సెలక్షన్లలో గంప రెడ్డి ప్రసాద్ చురుకుగా తనదైన శైలిలో ప్రతిభను కనబరచడంతో ఈ గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్‌కి ఎన్నుకోవడం జరిగింది. గతంలో జమ్మూ కాశ్మీర్లో నిర్వహించిన జాతీయ కబ్బడి పోటీలలో 2024లో ఆంధ్రప్రదేశ్ తరపున గోల్డ్ మెడల్ సాధించడం కూడా జరిగింది. ఈ కబడ్డీ ఆటని హర్యానా రాష్ట్రంలో ప్రపంచ దేశాల నుండి వచ్చినటువంటి ప్రతినిధులతో ఈ ఆటను నిర్వహించడం జరుగుతుంది. అందులో రామాపురం మండలానికి చెందినటువంటి వ్యక్తి పాల్గొనడం మండల వాసులందరికీ ఆనందంగా ఉందని గంప రెడ్డి ప్రసాద్ తండ్రి నాగేంద్ర తెలిపారు.అంతేకాకుండా గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు ఈ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా మరింత ప్రతిభను కనబరిచి జాతీయ జట్టుకు కూడా ఎంపిక అవుతాడని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెట్టు శ్రీ పాలేటి గంగమ్మ రాత్రి తిరునాలకు ముస్తాబు

**కురబలకోట ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



కురబలకోట మండలం, తెట్టు గ్రామం అందు వెలసిన శ్రీ పాలేటి గంగమ్మ తల్లి జాతర మహోత్సవం 18వ తేదీ రాత్రి తిరుణాలకు భక్తులు వారి కోరికలు అన్నిటిని తీర్చినందుకు అమ్మవారికి చాందిని బండ్లు కట్టి వాటిని బాణసంచా మరియు జాగర్లు కోలాటములు ద్వారా గ్రామమునందు ఊరేగింపు చేసి గ్రామ దేవతకు భక్తులందరూ పూజిస్తారు. సుమారుగా 30 చాందిని బండ్లు వస్తున్నాయని ఆలయ పూజారి అంజి తెలియజేశారు. ఈ జాతర సుమారుగా 10 పంచాయితీల నుండి చాందిని బండ్లు ఊరేగింపుగా వస్తున్నట్లు, దానికి తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ధర్మకర్త అంజి తెలియజేశారు. జాతర సజావుగా జరుగుటకు పోలిపోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయితీ శాఖ మరియు కురబలకోట మండల డెవలప్మెంట్ అథారిటీ శాఖల అందరిని సమన్వయం చేసి వీరందరూ ఆధ్వర్యంలో జాతర జరుపుటకు సన్నాహాలు చేశారు. తెట్టు గ్రామ సర్పంచి నులక మనోహర్ రెడ్డి సతి సమేతంగా మరియు తెట్టు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త కొరువి జగన్నాథ రెడ్డి మరియు టెంపుల్ సభ్యుడు నారాయణ అందరూ కలిసి అమ్మవారికు పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని భక్తులందరూ దర్శించుకోవాలని మరియు అమ్మవారి కృపా కటాక్షాలు అందరూ పొందాలని పూజారి అంజి పిలుపునిచ్చారు. గుడి దగ్గర రెండు రోజులుగా అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతున్నదని అదేవిధంగా శనివారం కూడా జరుగుతాదని తెలియజేశారు.

## వరుస దొంగతనాలతో
# ప్రజలకు ఆందోళన వద్దు

**ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి**

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

పట్టణంలో ఇటీవల జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన కు గురి కావద్దని, త్వరలోనే దొంగతనాలను అరికట్టే దిశగా పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల లక్ష్మీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంలో వరుసగా దొంగతనాలు జరగడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి ఇలాంటి దొంగతనాలు పట్టణంలో జరగలేదని తిరిగి ఇటీవల వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. ఇదే విషయంపై స్థానిక పోలీసులు మరియు జిల్లా ఎస్పీతో మాట్లాడి ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి వరుస దొంగతనాలను అరికడతామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా ప్రజలు ఎక్కడికైనా పోయేటప్పుడు ఇల్లు తాళం వేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విన్నవించినా ఇటీవల ఘనతనాలు జరగడం లేదన్న భావంతో ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం వరుస దొంగతనాలకు కారణం ఉండొచ్చని ఆయన పేర్కొన్నారు. కావున ఇలాంటి వరుస దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు అన్ని రకాలుగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జరిగిన దొంగతనాలలో ప్రజలకు చేకూరిన నష్టాన్ని రికవరీ చేసేందుకు కృషి చేస్తామని, తిరిగి పట్టణంలో దొంగతనాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టి అరికట్టేందుకు కృషి చేస్తామని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వద్ది బాలుడు, జంబాపురం రామాంజనేయరెడ్డి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, చింతకుంట కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

